17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 07 ఏప్రిల్ 2024 | పేజీలు 11

## ఈవీఎం గోడౌన్ల తనిఖీ

### ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.వి.వినోద్ కుమార్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.వి.వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను మరియు ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట బందోబస్తు నిత్యం కొనసాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 12వ తేదీ నుంచి చేపట్టే ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ కోసం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తహశీల్దార్ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

అందరికి అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

ఢిల్లీ నుంచి ధర్మవరానికి పథకాలు తీసుకురావాలో నాకు బాగా తెలుసు

## మీ మనిషిగా మీ ముందుకొచ్చా..!



- రాష్ట్రంలో దరిద్రపు పాలన సాగుతోంది
- ప్రతి కుటుంబంపై జగన్ రూ.8 లక్షలు అప్పులు చేశాడు
- రాష్ట్రంలోని అవినీతి పరులంతా త్వరలో జైలుకెళ్తారు
- బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ధర్మవరం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్

**మీ మనిషిగా మీ ముందుకొచ్చా... మీ అందరి ఆశీర్వాదంతో ధర్మవరం ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం నిరంతరం మీ అందరికి అందుబాటులో ఉంటూ ధర్మవరాన్ని అభివృద్ధి పరంగా అన్నిరంగాల్లోనూ పరుగులు పెట్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణం లోని పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ..**

**ధర్మవరం మేజర్ న్యూస్ :**

వైఎస్ జగన్ పై నిప్పులు చేరిగారు. మోడీ ప్రభుత్వం అవినీతిపరులను రూపు మాపడంలో ఎక్కడా రాజీ పడటంలేదన్నారు. రాష్ట్రంలో కూడా అవినీతిపరుల జాబితా తయారవుతుందని త్వరలో జైలుకెళ్లడం తప్పదన్నారు. దేశంలో నిరుద్యోగాన్ని రూపుమాపడానికి ఎన్నో ఐటీ కంపెనీలను తీసుకువచ్చి 43కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఉపాది అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. పేదరిక నిర్మూలనకు మోదీ ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు చేపట్టార న్నారు. ఆంధ్రప్రదేశ్ పై కూడా మోదీ ప్రత్యేక దృష్టిసారించారన్నారు. సత్యసాయిజిల్లాకు 1లక్ష 20వేలు ఇళ్లు ఇస్తే ఇళ్ల నిర్మాణంలో జగన్ ప్రభు త్వం ఉదాసీన వైఖిరిఅవలంబించి పేదల ఇంటి సాకారాన్ని నీరుగార్చారన్నారు. అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇస్తే అవన్నీ తనఖాతాలోకి వేసుకుని వాటిన్నంటిని తామే ఇచ్చినట్టు జగన్ కపటనాటకం ఆడుతున్నారన్నారు. రైతుల కోసం గత ప్రభుత్వంలో టీడీపీ, బీజేపీ పార్టీలు కలిసి 90శాతం సబ్సిడీతో రైతుల కు వాటిన్నంటినితామే ఇచ్చినట్టు జగన్ కపటనా టకం ఆడుతున్నారన్నారు. రైతుల కోసం గత ప్రభుత్వంలో టీడీపీ, బీజేపీ పార్టీలు

03

---



స్వేచ్ఛాయుత వాతావరణం

## కల్పిస్తాం...

### నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

- గొడవలు, అల్లర్లులేని హింసరహిత ఎన్నికలే లక్ష్యం
- బుక్కరాయసముద్రం మండలం శిద్ధరాంపురంలో నిర్వహించిన కేంద్ర పోలీసు బలగాల కవాతులో పాల్గొన్న

: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం... నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్లర్లులేని హింస రహిత ఎన్నికలే తమ లక్ష్యమన్నారు. ఈరోజు బుక్కరాయసముద్రం మండలం శిద్ధరాంపురం గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో

మిగతా 4లో

---

## చేతకాని దద్దమ్మ రాప్తాడు ఎమ్మెల్యే

ఐదేళ్లు రోడ్లు వేయకుండా కాంట్రాక్టర్లను అడ్డుకున్నారు



- ఆ నెపాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు
- ఈ ఐదేళ్లలో బాగుపడింది.. ఆ నలుగురు మాత్రమే
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఒక చేతకాని దద్దమ్మ రాప్తాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రామగిరి మండలంలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తొలిరోజు చెర్లోపల్లి, పాపిరెడ్డిపల్లి, పోలేపల్లి, అక్కంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచార కార్యక్రమంలో ముందుకు సాగారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రస్తుతమున్న సమస్యలను కూడా ప్రస్తావించారు. వీటన్నింటిని అధికారంలోకి వచ్చిన తర్వాత

మిగతా 4లో

---



దగ్గుబాటీ.. ముందు

## అవగాహన తెచ్చుకో

- కోవిడ్ వల్లే అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ ఆలస్యం
- మోటార్లు చెడిపోవడం వల్లే తాత్కాలిక నీటి సమస్య
- ఇవన్నీ తెలియకుండా మాట్లాడితే ఎలా?
- చీకటి ఒప్పందాలతోనే కొందరు పార్టీ వీడారు
- అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం

n **అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ అనంతపురం అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ ముందు అనంతపురం గురించి అవగాహన తెచ్చుకుంటే మంచిదని నగర మేయర్ మహమ్మద్ వసీం హితవు పలికారు. శనివారం 25వ డివిజన్‌లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో కలిసి 'ఇంటింటికీ వైసీపీ'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

02

---



భారీ రోడ్డుషోతో మెట్టు గోవిందరెడ్డి

## ఎన్నికల ప్రచారం

**అధికార రథసారధి జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకుందాం**

**: మెట్టు గోవిందా రెడ్డి**

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం హొసహళ్లి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం గ్రామంలో రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మరియు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణ రాయదుర్గం నియోజకవర్గం ఎన్నికల అబ్జర్వర్ బోయ పామిడి వీరాంజనేయులు, మండల కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి, రోడ్ షో నిర్వహించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మెట్టు గోవింద్ రెడ్డికి నీరాజనం పట్టారు. స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే నాయకుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలబడిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకునే ఆవశ్యకత

మిగతా 3లో

# రెండు లక్షల నగదు స్వాధీనం

## ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తీసికెళ్తున్న రూ. 2 లక్షల నగదును సీజ్ చేసిన అనంతపురం టూటౌన్ పోలీసులు



### సీజ్ చేసిన నగదును అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగింత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం డి.ఎస్.పి జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో టూటౌన్ సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రుసింద్ర బాబు మరియు పోలీసు సిబ్బంది స్థానిక నాయక్ నగర్ రైల్వే గేటు సమీపంలో ఈరోజు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనంతపురానికి చెందిన సురేష్ కుమార్ రెడ్డి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.2 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. టూటౌన్ పోలీ సులతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, వీడియో సర్వేలెన్స్ టీం బృందాలు తనిఖీలు చేపట్టి రూ. 2 లక్షల నగదు సీజ్ చేసి అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న స్టోర్ డీలర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్నికల నియమావళి ప్రకారం వాలంటీర్లు, స్టోర్ డీలర్లు రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొనకూడదని అధిక అధికారుల ఆదేశించిన కొందరు పాటించడం లేదు. మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామంలో టిడిపి ఎన్నికల ప్రచారంలో స్టోర్ డీలర్ జానకి బాయి పాల్గొనడం జరిగింది.

# 384టెట్రా పాకెట్లు స్వాధీనం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని 384 ఎట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని సోమలాపురం చెక్పోస్ట్ వద్ద ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బృందం తనిఖీలు చేపట్టుండగా పక్క రాష్ట్రం నుంచి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న భీమప్పును పట్టుకొని అతని వద్ద 384టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామ పర్వం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రం నందు వాలంటీర్ల రాజీనామా పర్వం కొనసాగుతుంది. రోజు రోజుకు గ్రామాలకు చెందిన వార్డు వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారని, మొత్తం 460మంది ఉండగా అందులో ఇప్పటికే వందమంది దాకా రాజీనామా చేసినట్టు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లకు ఒక పార్టీకి చెందిన ముఖ్య నాయకులు తగిన బహుమతులతో పాటు తిరిగి ప్రభుత్వం రాగానే మీకు పదవులు ఇప్పిస్తామంటూన్నారని సమాచారం. వాలంటీర్ల పై ఒత్తిడి తెచ్చి రాజీనామా చేయిస్తున్నారని కొంతమంది తెలుపుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు కావాలంటే మరల జగన్ ను గెలిపించండి : మండల వైసీపీ నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో ఇంటింటికి విశ్వ అన్న కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మచ్చన్న, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పుష్పావతి, వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న చేసిన సంక్షేమ పథకాలు గురించి తెలిపి మరల సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఎంపీగా శంకర్ నారాయణ ను, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇంటింటికి పోయే ఓట్లు అడుగుతుంటే ప్రజలు సంతోషం వ్యక్త పరిచి వైఎస్ఆర్సిపి కి ఓట్లు వేస్తామని తెలపడం జరిగింది. నవరత్నాల పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అని, పార్టీలకు సంబంధం లేకుండా అర్హత ఉంటే చాలు వారికి సంక్షేమ పథకాలు అందాయని , చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, జగన్ చేసిన సంక్షేమ పథకాలే జగన్ ను గెలిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, ఎంపీటీసీ ఈశ్వర్, వేణుగోపాల్, తిప్పయ్య, శ్రీనివాసులు, ఆంజనేయులు, విశ్వనాథ్, నారాయణప్ప, పాతన్న, కర్ణాకర్, వెంకటేశులు, పూల ప్రసాద్, గాజుల రాము, బాబు నాయక్, సుంక నాయక్, బొడ్డు నాయక్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మా...ఆశీర్వదించండి

## -సంక్షేమం, అభివృద్ధిని చూసి "ఫ్యాన్" కు ఓటు వేయండి

## - టీడీపీ చేసిన వాగ్దానాలను నమ్మకండి

## -ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను ఆశీర్వదించాలని, ప్రజలందరి దీవెనలు కావాలని కోరారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో " ఫ్యాన్ " గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మరియు టిడిపి నెరవేర్చని హామీలతో ప్రజలను మోసం చేయటానికి వస్తున్నారని వారి మాటలు నమ్మకండి అని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు.బుక్కరాయసముద్రం మండలం అమ్మవారిపేట, రేకులకుంట, గాంధీనగర్ గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో ఆయన నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని వివరిస్తూ, రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును "ఫ్యాన్" గుర్తుపై వేసి తనను మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందజేసి అభ్యర్థించారు.వీరాంజనేయులు మాట్లాడుతూ.. జగనన్న



చేసిన మేలుని జీర్ణించుకోలేక చంద్రబాబు నాయుడు ఓటమి భయంతో ప్రజలను మభ్య పెట్టేందుకు జనసేన, బిజెపి కూటమిగా వస్తున్నారని కూటమిని కుప్పకూల్చి ఇంటికి పంపుదామని పిలుపునిచ్చారు. వైయస్ఆర్ సీపీ పార్టీ పెత్తందారుల పార్టీ కాదు పేదల పార్టీ అని మరోసారి ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించి జగనన్న రుజువు చేశారన్నారు. గ్రామాల్లో ఇంటింటా సంక్షేమ పథకాలు అందించడంతో వారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్న అవడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుబాటీ.. ముందు అవగాహన తెచ్చుకో

▸▸ మొదటి పేజీ తరువాయి

**మేయర్ వసీం కామెంట్స్ :** ఇంటింటికీ వెళ్తుంతే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ ఎండకు తిరగాల్సిన అసరం లేదని, తాము ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వంలో ఏం జరిగింది? ఈ ప్రభుత్వంలో ఏం జరిగిందో ప్రజలకు తెలుసు. టీడీపీ అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ గురించి మాట్లాడుతున్నారు. ఆయన ముందుగా అనంతపురం గురించి అవగాహన తెచ్చుకుంటే మంచిది. కోవిడ్ వల్ల అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఆలస్యమైంది. ఇప్పటికే డీపీఆర్ సిద్ధం చేసి పంపాం. అనంతపురంలో నీటి సమస్య గురించి మాట్లాడుతున్నారు. ఇటీవల మోటార్లు చెడిపోవడం వల్ల సమస్య వచ్చింది. రూ.2 కోట్లతో కొత్త మోటార్కు టెండర్ పిలిచాం. రూ.50 లక్షలతో అదనపు మోటార్ పెట్టాం. వైసీపీ వీడిన నాయకులు మొన్నటి ఎన్నికల్లో ఏ సింబల్తో గెలిచారు? జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేవ్ ఉందని వచ్చి మా పార్టీ సింబల్తో గెలిచారు. ఇప్పుడు చీకటి ఒప్పందాలతో వెళ్లారు. టీడీపీ అభ్యర్థి తన వద్ద డబ్బు ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజాక్షేత్రంలో ఎవరికి బలం ఉందో జూన్ 4వ తేదీన చూపిస్తాం. అనంతపురం నగరంలో జరిగిన అభివృద్ధికి ప్రజలు అండగా ఉంటారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండా మా పార్టీ విజయం ఖాయం.



## ఎర్రగుడి, రామసాగరం గ్రామాలలో

# వాలంటీర్లు రాజీనామా

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని రామసాగరం, ఎర్రగుడి గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లు మూకుమ్మిడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను రామసాగరం గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ కు, ఎర్రగుడి గ్రామ పంచాయతీ కార్యదర్శి శమంతకమణి అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్నామని అలాంటి మాపై ప్రతిపక్షం వారు లేని పని నిందలు వేస్తున్నారని అందువలన వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేసి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి, విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం టెక్నికల్ అసిస్టెంట్లకు కంప్యూటర్ ఆపరేటర్లకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశం ఎంపీడీవో సుబ్బరాజు, అదనపు కార్యక్రమఆధికారి సూర్య ప్రకాష్, జూనియర్ ఇంజనీర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో ముఖ్య అంశాలు 1. ఉపాధి కూలీల రిపోర్టింగ్ 2. ప్రతి గ్రామ పంచాయతీకి 10 ఫారం ఫండ్ 3. ప్రతి టెక్నికల్ అసిస్టెంట్ కు రోజుకో 1000 పని దినాలు 4. వర్క్ ఫైల్స్ 5. రిజిస్టర్లు మెయింటెన్ చేయుట మరియు తదితర (ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలకు లోబడి) అంశాలను టెక్నికల్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్లకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్ నాగేంద్రప్ప, విజయకుమార్, స్వాతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులకు 99% పెన్షన్లు పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం 4వ తేదీ నుంచి 6 తేదీ వరకు 99 శాతం పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. మండలం మొత్తంగా 5902 పెన్షన్ లబ్ధిదారులకు గాను 5843 మంది పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని 14 గ్రామ సచివాలయాల్లో గుండ్లపల్లి గ్రామంలో 100% శాతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తయిందని తెలిపారు.

# విద్యుత్ షాకుకు గురై మహిళ మృతి



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలోని కోడూరు పంచాయతీ సుబ్బారావు పేట గ్రామానికి చెందిన కలీమూన్ అనే మహిళ వాషింగ్ మిషన్ స్విచ్ ఆన్ చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్ కు గురై షాక్ తో స్పృహ కోల్పోయింది. గమనించిన బంధుమిత్రులు చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాహనంలో తీసుకురాగా వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే మరణించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. విషయం తెలుసుకున్న చిలమత్తూరు మండల వైఎస్ఆర్సిపి ఎంపీపీ మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పరామర్శించారు.

## యుఎఫ్‌ఏపీజిఇ టిడబ్ల్యూపి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...

### జిల్లా చైర్మన్ గా బి.గోపికృష్ణ.. సెక్రటరీ జనరల్ గా ఈరాలప్ప


జిల్లా చైర్మన్ బి.గోపికృష్ణ..


సెక్రటరీ జనరల్ ఈరాలప్ప

**అనంతపురం విద్య,మేజర్ న్యూస్:** యు ఎఫ్ ఏ పీ జి ఇ టి డబ్ల్యూ పి (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయ ,కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక) జిల్లా నూతన కార్యవర్గం స్థానిక ఉపాధ్యాయ భవనం లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ వెల్లడించారు. జిల్లా చైర్మన్ గా బి. గోపికృష్ణ(ఏపీజీఇఎ), సెక్రెటరీ జనరల్ గా ఈరాలప్ప(కేటీఏ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభాకర్ (ఏపిసిపిఎస్ఈఏ), కోశాధికారిగా ఎం సాంబశివమ్మ (వైద్యం), పబ్లిసిటీ సెక్రటరీగా సన్ని జాషువా (ఆర్ అండ్ బి), కో చైర్మన్లుగా పీవీ శ్రీనివాసులు (ఎన్ టి ఏ), విబి భాస్కర్ రెడ్డి (ఏపీజీ ఇఏ), ఎస్ రాము నాయక్ (సోషల్ వెల్ఫేర్), వైస్ చైర్మన్లుగా జె.వెంకటేష్( డి టి డబ్ల్యూ ఎ), మహేశ్వర్ రెడ్డి (ఏపీజీఇఏ), కె. జయరాం (ఏపీ ఎస్ సి ఎస్ టి డబ్ల్యూ ఇ ఎ), శివమూర్తి (బీసీ టి యు), ఎం శ్రీరాములు (వైద్యం), డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ గా రవీంద్ర నాయక్ (జి యుఎస్), కె.సి. నాగరాజు (ఆర్ అండ్ బి), బి వేణుగోపాల్ (వైద్యం), జయరాం నాయక్ (వైద్యం), ఫక్రుద్దీన్(వైద్యం), ఎం లక్ష్మీనారాయణ (పిఎస్ హెచ్ఎంఏ), సి ఈశ్వరయ్య (ఆర్ అండ్ బి), రాజు నాయక్ (ఐసిడిఎస్) , లక్ష్మీనారాయణ (గ్రామ వార్డు సచివాలయం)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నీళ్ళొస్తే మరో కోనసీమ అవుతుంది

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్ప దొడ్డి, తిప్పయ్యదొడ్డి, తాటాకులదొడ్డి గ్రామాల్లో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె చరిత, సోదరి పద్మావతి, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులు, బీటీపీకి నీళ్లు తీసుకువచ్చేందుకు కాలువలు పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని, సాగు నీరు వస్తే ఈ ప్రాంతం మరో కోనసీమలా ఉంటుందని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దాం...

### వైసీపీని మళ్లీ గెలిపిద్దాం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పనిచేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని కళ్యాణ దుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పి గ్రామ శివారులో వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి అధ్యక్షతన మేము సిద్ధం మాబూత్ సిద్ధం అనే కార్యక్రమం శనివారం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య వైసీపీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు, బోయతిప్పేస్వామి, మహిళ నాయకురాలు చందనశివాజీ, ఎన్నికల అబ్జర్వర్ ప్రసాద్ రెడ్డి, దోనస్వామిలు హాజర య్యారు. కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా అనేక సంక్షేమ పథకాల అందించి సంక్షేమఫలాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకి అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు. మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు మాట్లాడుతూ డబ్బులు సంచులతో కళ్యాణదుర్గం వచ్చి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలిమినేని సురేందర్ బాబు ఎన్నికల్లో ప్రజలకు డబ్బులిస్తే ఓట్లువేస్తారు, దాంతో గెలిచక బాగా దోపిడీ చేయాలనే కాంట్రాక్ట్ ఆలోచనలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అలాటి జిమిక్కులకు కళ్యాణదుర్గం నియెజకవర్గం ప్రజలుదగ్గర సాగవన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న తలారి రంగయ్య, శంకర్ నారాయణల ఫ్యానుగుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించి జగనన్నకు కానుక ఇద్దామన్నారు. జగనన్న సైనికులుగా 35రోజులు కష్టపడి పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి జగన్మోహన్ రెడ్డిని ఎన్నిక చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోడగట్ట నారాయణ, సత్తి, గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమలనాగరాజు, మండల ఉపాధ్యక్షులు భీంరెడ్డి, ఎంపీటీసీ గంగమ్మహనుమంత రాయుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సింగల్ విండో వన్నూర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెనగల్లు లింగప్ప, జెఏసిమండలకన్వీనర్ రాము, వైసీపీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్, అతావుల్లా, భీమప్ప, పెద్దఓబులేష్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, మండలంలోని బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి

### వన్నూర్ స్వామి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన ప్రజలు



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** వైసీపీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి, రాయదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలిపించాలని మెట్టు గోవిందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొత్త హడగిలి, పాత హడగిలి, కాదలూరు, బాధనహాల్ గ్రామంలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారానికి మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరొకసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. రాష్ట్ర నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉండి, ప్రజల ముంగిటకే ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కిందని మెట్టుగోవిందా రెడ్డి అన్నారు.. రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నన్ను ఆశీర్వదించి ప్రజలు అసెంబ్లీకి పంపించాలని, గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేసి చూపిస్తానని మెట్టు గోవిందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రచారానికి మండల కన్వీనర్ వన్నూరు స్వామి బృందం ప్రతిష్టంగా పార్టీ కోసం పనిచేస్తూ, పెద్ద సంఖ్యలో ప్రజలను కార్యకర్తలను ఎన్నికల ప్రచారానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎం వన్నూరు స్వామి, మార్కెట్ చైర్ పర్సన్ భోజ రాజా నాయక్, హీరేహాల్ రెహమతుల్లా, కళ్లెం ఎంపిటిసి సురేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పులుకుర్తి చంద్ర,సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున రెడ్డి, కాదలూరు సర్పంచ్ హనుమంత్ రెడ్డి, నాగలాపురం వైఎస్ఆర్సిపి అంజిరెడ్డి, వైసిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు

### ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా, అమిలినేని సమక్షంలో చేరిక



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం తిప్పనపల్లి, ములకలేడు గ్రామాలకు చెందిన 46 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ సమక్షంలో అమిలినేని క్యాంపు కార్యాలయంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రోజు రోజుకు వైసీపీ నుంచి వలసల పరంపర కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి స్వగృహానికి విచ్చేసిన టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్


జయరామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ శనివారం అనంతపురం జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి ఇంటికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి ఓటమి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించి ఉమ్మడి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జయరామిరెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి విజయానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తామని జయరామిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రామసాగరం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేసిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా శనివారం బెలుగుప్ప మండలం లోని రామసాగరం చెక్ పోస్ట్ వద్ద ఎఫ్ఎస్టి టీమ్ డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీర అధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎంసిసి మండల స్థాయి అధికారి సుబ్బ రాజు, పోలీస్ కానిస్టేబుల్ మహబూబ్ వలి, వీడియో గ్రాఫర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## భారీ రోడ్డుషోతో మెట్టు గోవిందరెడ్డి ఎన్నికల ప్రచారం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజలందరి పైన ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు ప్రజా రంజిక పథకాలను ప్రవేశపెట్టి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అయితే నేమి జలయజ్ఞం అయితే నేమి ఫీజు రియంబన్ పథకాల ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డారు అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా జగన్మోహన్ రెడ్డి కూడా 3వేలు రూపాయలు పెన్షన్ అమ్మ ఒడి విద్యా దీవన వసతి దీవెన నాడు నేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అన్నారు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చెప్పుకోవడానికి ఒక ప్రచారంజిక పథకం కూడా లేదన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ బూటకమే తప్ప మరొకటి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చాడంటే కచ్చితంగా నూటికి నూరు శాతం హామీలు నెరవేరుస్తారు అన్నారు గ్రామం పురవీధుల గుండా రోడ్ షో నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. పెన్షన్ సక్రమంగా అందుతుందా అంటూ అవ్వ తాతలను పలకరిస్తూ ఈ రోడ్ షో సాగింది. ఈ కార్యక్రమంలో నేత్ర పల్లి కాంట్రాక్టర్ క్లాస్ వన్ కాంత రెడ్డి, గౌని ఉపేంద్ర రెడ్డి, ఎంపీపీ భవాని, బేలో సర్పంచ్ కోట్ల రమేష్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు, వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీ మనిషిగా మీ ముందుకొచ్చా...

▸▸ మొదటి పేజీ తరువాయి

కలిసి 90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చే వారని, జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ ఒక్క రైతుకైనా సాయం చేశారా అంటూ ఆయన ప్రశ్నించారు. యువతకు జాబ్యాలెండర్ పేరుతో నిండా మోసం చేశారన్నారు. ఈ ఐదేళ్లలో సాక్షి క్యాలెండర్ తప్పా జాబ్ క్యాలెండర్ ఇవ్వకపోవడంపై యువత జగన్పై ఉగ్రరూపం దాల్చుతుందన్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ, ముస్లింలకు ఎన్నో హామీలిచ్చిన జగన్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోవడంతో నేడు వర్గాలన్నీ జగన్ కు వ్యతిరేకంగా విప్పుతున్నారన్నారు.

ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఆటకెక్కగా చేనేతలకు మార్కెంటిగ్ సదుపాయం కల్పిస్తానన్న మాట ఏమైంది జగన్ అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ చేసిన అభివృద్ధి ఏదంటే ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి విప్పుతున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ అటకెక్కగా చేనేతలకు మార్కెంటిగో సదుపాయం కల్పిస్తానన్న మాట ఏమైంది జగన్ అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ చేసిన అభివృద్ధి ఏదంటే ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమేన న్నారు.

గత ఆర్థికసంవత్సరంలో రూ.29వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే ఆ నిధులన్నీ పక్కదారి పట్టించారని ఆయన విమర్శిం చారు. జగన్ తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రం 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. ధర్మవరా న్ని అన్ని వైపుల అభివృద్ధి చేయడానికి ఇక్కడికి వచ్చానన్నారు. మిగతా ప్రాంతాల ఎమ్మెల్యేలు 10 శాతం అభివృద్ధి చేస్తే నేను ఇక్కడ వంద శాతం అభివృద్ధి చేస్తానన్నారు. బయట నాయకులు అభివృద్ధి చేస్తే నేను 200 శాతం అభివృద్ధి చేసి చూపెడతానంటూ నన్ను నమ్మండి అని ఆయన ఓటర్లను విన్నవించారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ ఉమ్మడిజిల్లాల అధ్యక్షులు జీఎంశేఖర్, శ్రీనివాసులు, బీజేపీ నాయకులు అం బటిసతీశ్ కుమార్, గుండా పుల్లయ్య, జింకాచంద్రశేఖర్, సాకే ఓబుళేశు, గంగులకుంట గోపాలరెడ్డి, భక్తవత్సలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వేళ... నిత్యం అప్రమత్తంగా ఉండండి

**– వార్డు పోలీసు సిబ్బందితో సమావేశమైన అనంతపురం డీఎస్పీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ నిత్యం అప్రమత్తంగా ఉండా లని అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి సూచిం చారు. అనంతపురం నగరం లో వార్డుల(డివిజన్ల) వారీగా కేటాయించిన పోలీసు సిబ్బందితో ఆయన ఈరోజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు స్థానిక సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో సమావేశమయ్యారు. కేటాయించిన డివిజన్లలో నిత్యం నిఘా ఉంచాలన్నారు. ఎప్పటిక ప్పుడు సమాచారం సేకరించి ఆయా సి.ఐ ల దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలు, గొడవలు తలెత్తే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి తెలియజేయాల న్నారు. పార దర్శక, నిష్పాక్షిక మరియు స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యంగా పని చేద్దామని పిలుపు చ్చారు. రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీ కిశోర్, ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధికి జగనన్న అండ - ఎమ్మెల్యే కేతిరెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: మైనారిటీల అభివృద్ధికి జగనన్న అండగా నిలుస్తున్నా రంటూ యాడికి మండల కేంద్రంలో 7వా వార్డ్ కుంటా వీధిలో శనివారం పర్యటించా రు. పర్యాటనలో భాగంగా కుంటా వీధికి చెందిన 100 మంది కార్యకర్తలు వైసీపీలో చేరారు.ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసిపి కండువా కప్పి సాగర్వంగా పార్టీలకు ఆహ్వానించారు. వైసీపీలో చేరిన అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జగనన్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు కార్యకర్తలు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గెలిపించుకోవడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైసీపీ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి సుడిగాలి పర్యటన

పరిగి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తన 58 నెలల పాలనలో 99.5 శాతం హామీలు నెరవేర్చారన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. ప్రతి ఇం టికీ మేలు జరిగిందని దీనిపై ఇంటింటా వివరించాలన్నారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పారు. అనంతరం వివిధ పార్టీల నుంచి 20కుటుంబాలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చరణ్ రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎ స్సార్సీపీ మండల కన్వీనర్ నరసింహ మూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, వైస్ ఎంపీపీ వేదవతి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, సింగ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మీ గ్రామానికి వచ్చా.. మీ బిడ్డగా నన్ను ఆదరించండి..

**– ఓటు వేసి నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**– ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** శింగనమల చెరువుని లోకలైజేషన్ చేసి ఎన్నో దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదని వీటికి సహకరించి పట్టుబట్టి రైతన్నల కలను సహకారం చేసిన ఘనత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి దక్కుతుందని శింగనమల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని ఇల్లూరు, ముంటి మడుగు, ఎం.కొత్తూరు, ఎం.కొత్తపల్లి, రాందాసుపేట, అంకంపేట, సిరివరం, గుడ్డాలపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్ర మంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాం జనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, అనం తపురం డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులతో కలసి ఆయన నిర్వహించారు.గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్దిని ఆయా కుటుంబాలకు వివరించారు. జగనన్న ఇంటి దగ్గరికి అన్ని పథకాలు అందిస్తున్నారని ఇలానే ఈ పథకాలు ఇంటి దగ్గరకు రావాలి అంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా ఉండాలని మీ ఓటును "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. శింగనమల చెరువుని లోకలైజేషన్ చేసి రైతన్నల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగనన్నకు, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న కూర్చోవడం ఖాయమని, శింగనమలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, కొంచెం రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ అందరి బాగోగులు చూస్తా

**– వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప**



మడకశిర మేజర్ న్యూస్ : ఒక్కసారి అవకాశం ఇవ్వండి మడకశిర నియోజకవర్గం లోని ప్రజలందరి బాగోగులు చూసుకునే బాధ్యతను నేను తీసుకుంటానని వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మడకశిర మండలం ఆమిదా లగోంది, చత్రం, గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఆయన పార్టీ శ్రేణులతో కూడి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడినైన నన్ను జగన్మోహన్ రెడ్డి శాసనసభకు పంపించాలన్న సంకల్పంతో నాకు టికెట్ ఇవ్వడం జరిగిందని మీ అందరి ఆశీస్సులు అందించి నన్ను శాసనసభకు పంపితే ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తాననిహామీఇచ్చారు.పేదవాడికి మంచి జరగాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా పేదలను శాసన సభకు పంపించే ధైర్యం సాహసమున్నోడు జగన్మో హన్ రెడ్డి చరిత్రలో నిలిచార ఈ విషయాన్ని గుర్తెరిగి ఆలోచించి పేదవాడినైన నాకు అండగా నిలిచి అందలం ఎక్కించాలని కోరారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి మంచి చేశారని లబ్ది పొందామని నమ్మితినే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా అడుగు తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఆయన్ను ఆదరించే వారు నన్నుకూడా అసెంబ్లీ కీ పంపించండి ఆయన అభ్యర్థించారు. ఇలాంటి నేతను మరో మారు ముఖ్యమంత్రిగా గెలిపించా ల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఏ నమ్మకంతో అయితే మీ ముందుకు నన్ను తీసుకొని వచ్చి పోటీలో నిలబెట్టారు, ఆ అంశాన్ని మీరు గుర్తించి నన్ను శాసనసభకు పంపించ గలిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నియోజకవర్గ వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చడా నికి సహకారం అందిస్తాడని కూడా ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. అభ్యర్థి ఈరలక్కప్ప ప్రచారానికి కార్యకర్తలు అభిమానులు అనూహ్యంగా స్వాగతం పలికారు .అంతేకాక ఆయన ప్రజలతో మమేకమై ప్రజల సాధక బాధలు వింటూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జడ్పీటిసి అనంతరాజు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి శివకుమార్,వైసీ గోవర్ధన్ రెడ్డి,ఎంపీపీ కవితా సత్యనారాయణ,మాజీ కన్వీనర్ ఎంపీటీసీ హనుమంత రాయప్ప డైరెక్టర్ శాలిని, శ్రీరాములు జడ్పీటిసి మూర్తి, పాల్గొన్నారు.

### ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్

## రెండవ లెవెల్ విజేతలకు బహుమతులు ప్రదానం..

**– విద్యార్థులను అభినందించిన ఏజీఎం సుబ్బారెడ్డి**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ రెండవ లెవెల్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో అనంతపురం మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం మూడవ బ్రాంచ్ కు చెందిన నవదీప్, ఒకటవ బ్రాంచ్ కి చెందిన చరిత, సిబిఎస్సి బ్రాంచ్ కు చెందిన పూర్వజ రామ్, కళ్యాణ్ దుర్గం బ్రాంచ్ కి చెందిన మనస్విని అనే విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ కింద లాప్టాప్ లను గెలుచుకున్నారు. 13 మంది విద్యార్థులు ట్యాబ్లను గెలుచుకున్నారని తెలియ జేశారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాలలో రాణించి భవిష్యత్తును బంగారు చేసుకోవాలని కమిషనర్ మేఘ స్వరూప్ సూచించారు. విజయానికి కావలసిన స్టడీ మెటీరియల్ లను నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు శిక్షణ పొందడం వల్ల రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. ఎందుకు సహకరించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ విశ్వనాథ్, శాంత, సమీనా ఖాన్, తపస్సుమ్, కలందర్, ఫిలిప్ కోఆర్డినేటర్లు రాధాకృష్ణ తిరుమలేష్ శ్రీనివాస్ నాగభూషణం, డీన్ లు శ్రీనివాసరెడ్డి, సిరాజ్ గంగాధర్ సత్యనారాయణ, చిరంజీవి తిప్పారెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలు పొందడమే బిజెపి లక్ష్యం..

## - ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రజల అభివృద్ధి ప్రజల మన్ననలు పొందడమే బిజెపి పార్టీ యొక్క ముఖ్య లక్ష్యము అని టిడిపి, జనసేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో 44వ బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్న రు. తదుపరి బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు అని తెలియజేస్తూ జాతీయవాద భావంతో, సైతాన్ధిక నిబద్ధతతో, సేవా నెరతిథితో, ప్రజల మన్నులను అందుకుంటు, అప్రతి హత విజయాలను సాధిస్తూ ఇవాళ ప్రపంచములోనే అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని వారు తెలిపారు. పార్టీని ముందుకు నడిపించడమే కాకుండా దేశాన్ని కూడా అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళుతున్న ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారని తెలిపారు. దేశాన్ని అభివృద్ధి చేయుటలో మోదీ ఆయన కు సాటి ఆయనే అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ప్రధానిగా గెలిచి భారత్ను విశ్వ గురువుగా నిలిపే రోజులు చాలా దగ్గరలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాల సన్నద్ధం..

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.వి.వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శనివారం ఎన్నికల సంసిద్ధత, ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు, ముందస్తు ఏర్పాట్లు, తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్ లు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాల సన్నద్ధం కావడం జరుగుతోందని వివరించారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ కు సంబంధించి రోజు రిపోర్ట్ లను అందించడం జరుగుతోందన్నారు. సీజర్స్ గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు సమావేశమై ఎలాంటి పెండింగ్ లేకుండా సీజర్స్ కేసులకు సంబంధించిన రిలీజ్ లు చేస్తున్నామన్నారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు 52 మంది వాలంటీర్లను, 15 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం జరిగిందని, ఇద్దరు వాలంటీర్లు, ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిపై కేసులను నమోదు చేయడం జరిగిందని, రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి ఇద్దరిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సీ-విజిల్ కేటగిరిలో 315 ఫిర్యాదులు రాగా, గడువులోపు ఫిర్యాదులను విచారణ చేసి పరిష్కరించి రిపోర్టులను అందించడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో 2,236 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1,032 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఆ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో డైనమిక్ చెక్పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అక్రమంగా తరలుతున్న మద్యం, నగదును సీజ్ చేయడం జరుగుతోందన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం కింద రూ.1.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోసం అన్ని రకాల పటిష్ట బందోబస్తు చర్యలను చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీ కానున్న నేపథ్యంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను సాధ్యమైన త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు పర్చాలని జిల్లా ఎన్నికల అధికారులను, పోలీస్ సూపరింటెండెంట్లను, పోలీస్ కమిషనర్లను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, రాంభూపాల్ రెడ్డి, వెన్నెల శ్రీను, నోడల్ అధికారులు ప్రభాకర్ రావు, సురేంద్ర, వీర్రాజు, శ్రీనివాస నాయక్, ఉమామహేశ్వరమ్మ, భాస్కర్, పి.గురుస్వామిశెట్టి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం రమేష్ రెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తహసీల్దార్ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య రాకతో ఆకాశాన్నంటిన అభిమానుల ఆనందోత్సవాలు

## - భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన అభిమానులు



**హిందూపురం మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మొట్టమొదటిసారి ప్రస్తుత ఎమ్మెల్యే కూటమి అసెంబ్లీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ శనివారం నాడు హిందూపురం పట్టణానికి విచ్చేశారు. బాలయ్య రాకతో అభిమానుల ఆనందోత్సవాలు ఆకాశాన్నంటాయి. భారీ జన సందోహంతో అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి తొలుత సూగురుఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం నుండి చౌడేశ్వరి కాలనీ టిడిపి,బిజెపి, జనసేన నాయకులు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. తన ఎన్నికల చైతన్య రథంపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణ వాసులకు చేతులెత్తి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. టిడిపి జిందాబాద్, చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, జై బాలయ్య అనే నినాదాలతో ప్రధాన వీధి గుండా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులు అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మహర్షి వాల్మీకి విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహం, గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, తెలుగు తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. సూగురు ఆంజనేయస్వామి దేవాలయం నుండి వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరమ్మ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయ సర్కిల్, తెలుగు తల్లి సర్కిల్ మీదుగా చౌడేశ్వరి కాలనీ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా మొట్ట మొదటిసారి ప్రారంభించిన ఎన్నికల ప్రచారం నాయకుల్లో ఉత్సాహం రేపింది. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా గుర్తింపు పొందిన సందర్భంగా బీజేపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి నాయకత్వంలో పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో పార్టీ ఆఫీస్ నందు బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు తోట ఈశ్వర్ రెడ్డి, రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు టి శంకర్ రెడ్డి, ముంతాజ్, నాగరాజు యాదవ్, వెంకటాచలం, వానోవల్, బాలు, లక్ష్మీపతి, ఆంజనేయులు, లక్ష్మీనరసు, షబీర్, కాటేపల్లి, నరేష్ నరసింహులు, అశ్వథ శ్రీనివాసులు, అరుణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుగొండ ఐసిడియస్ ప్రాజెక్ట్ నందు 'ఆడపిల్లలను రక్షిద్దాం - ఆడపిల్లలను చదివిద్దాం' అనే నినాదంతో ఈ కార్యక్రమం సీడీపీఓ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో మొదలుపెట్టారు. పొక్సో చట్టం గురించి, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ గురించి, వివరించారు. ఆడపిల్లలకు ఏ సమస్య ఎదురైనా వెంటనే 1098 కి కాల్ చేయాలనీ, వాటి నుండీ రక్షణ పొందాలని తెలిపారు. బాల్యవివాహాలు ఎక్కడ జరగకుండా చూడాలని తెలియజేశారు. పిల్లల హక్కుల గురించి తెలియజేసారు. ప్రీస్కూల్ కార్యక్రమాలు టైంటేబుల్ ప్రకారం జరపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ డాక్టర్ జి శాంతలక్ష్మి, సూపర్ వైజర్లు అనురాధ, సుజాత, పుష్పలత, ఎర్రమ్మ, డిస్టిక్ కోఆర్డీనేటర్ మహేష్, ఐసిపిఎస్ సిబ్బంది మురళీ, భాస్కర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో నగదు స్వాధీనం : కేసు నమోదు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం లో కన్నా, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో వాహనాల తనిఖీని కళాజ్యోతి సర్కిల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా డి వేణుగోపాల్, కేశవ నగర్ కు చెందిన వ్యక్తి వద్ద ఎటువంటి బిల్స్ లేకుండా రూ.92,000లు కలిగి ఉండడం వలన ఆ నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నికల నియమావళి సందర్భంగా నిర్దేశించిన విలువకు మించి డబ్బులు రవాణా చేయుట నిషిద్ధము అని వారు తెలిపారు. ఎవరైనా ఓటర్స్ కు డబ్బులు కానీ మద్యం కానీ ఏదైనా వస్తువులు కానీ పంపిణీ చేయు వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ట్రాక్టర్ ఢీకొని బేల్దారికి తీవ్రగాయాలు..



**ధర్మవరం మేజర్ న్యూస్ :** బేల్దారి పనుల కోసం లింగమయ్య ద్విచక్రవాహనంలో వెళ్తుం డగా ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో శనివారం పట్టణంలోని పుట్టపర్తి రహదారిలో చోటు చేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని గూడెద్కొట్టాలకు చెందిన లింగమయ్య బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతి రోజులాగే తన ఇంటి వద్ద నుంచి ద్విచక్రవాహనంలో తుంపర్తి కాలనీలో ఇంటినిర్మాణం పనులకు వెళ్తుండగా మార్గమధ్యంలో పుట్టపర్తి రహదారిలోని అరిగెల పోతన్నరైస్ మిల్లు వద్ద ఓ ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో లింగమయ్య తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులుగాయపడిన గమయ్యను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనం తరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించారు. 'పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కలగళ్ల గ్రామంలో చోరీ...



కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో తాళం వేసిన ఇంటిలో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యనముల కుల్లాయి స్వామి శుక్రవారం రాత్రి ఇంటికి తాళం వేసి ఇంటి పక్కన ఉన్న కట్టమీద నిద్రపోయాడు. శనివారం వేకు జామున మూడు గంటల సమయంలో చూడగా తన ఇంటి తలుపు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా గుర్తుతెలియని దొంగలు బీరువా తెరిచి 28 గ్రాముల బంగారు, 34 తులాల వెండి దొంగలించుకుపోయారని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి కంటకుంట సమక్షంలో చేరికలు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలం లోని బూరుగుపల్లి పంచాయతీలోని పలువురు వైసిపి నాయకులు శనివారం కదిరి పట్టణంలోని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో వెం కట శివ శ్రీనివాసులు, శ్రీరాములు, రామ్మోహన్, మోహన, భరత్, నడిపి నర సిం హులు తదిత రులు ఉన్నారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రాజు తెలుగు యువత శ్రీరాములు, వైయస్ సర్పంచ్ శ్రీనివాసులు, భార్గవ గంగులప్ప, శ్రీని వాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్ పి కుంట మండలం మర్రి కొమ్మ దీన్ని గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ హనుమంత్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో ముస్త ఫా, లక్ష్మి నరసింహ, వెంకటప్ప, ముస లయ్య, తదితరులు ఉన్నారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ వెంకట రంగారెడ్డి ఇతర టిడిపి నాయకులు పాల్గొ న్నారు.

# వాలంటీర్ స్వచ్ఛంద రాజీనామా



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం పంచాయతీ నారప్ప గారి పల్లి గ్రామ వాలంటీర్ నరేం దర్ రెడ్డి శనివారం రాజీనామా చేసి రాజీనా మా పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కో సం పనిచేయడానికి వాలంటీర్ పోస్ట్ అడ్డుగా ఉందని అందుకే రాజీనామా చేసి హలో వైసీపీ కోసం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రక్తహీనత, వడదెబ్బపై విద్యార్థులకు అవగాహన

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :**



పుట్టపర్తి మండల పరిధిలో రక్తహీ నత, వడదెబ్బ, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని జగరాజుపల్లి కస్తూరిబా పాఠశాల లో విద్యార్థులకు రక్తహీనత వడదెబ్బ పరిసరాల పరిశుభ్రత పై జిల్లా సిడి, ఎన్ సి డి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత అధ్వర్యంలో అవగాహన కల్పించారు. రక్తహీనత వలన కలుగు అరోగ్య సమస్యలు తెలిపారు వడదెబ్బ తగలకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు, చేతుల శుభ్రత పౌష్టిక ఆహారం, ప్రతి గురువారం ఇచ్చు ఐరన్ మాత్రలు, రక్త హీనత ఎక్కువ ఉన్నవారికి రోజు ఇచ్చు ఐరన్ మాత్రలు గురించి తెలియ పరచి,వడదెబ్బ తగలకుండా తీసుకొనవలసిన జాగ్రతలు తెలియపరచి వచ్చిన తరువాత తీసుకొనవన్నారు. ఈ కార్యక్రమములో కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయ్నురాలు నాగ సుప్రజ,సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్లు వెంకటరమణ, చంద్రకళ ఎంఎల్ హెచ్పి అపర్ణ, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, పాఠశాల అరోగ్య కార్యకర్త జయమ్మ, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు

# వాలంటీర్లు రాజీనామా..

నల్లమాడ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని 14 పంచాయతీలో గల 242 మంది వాలం టీర్లు ఉండగా ఇందు లో ఇప్పటివరకు 148 మంది రాజీనామాలు చేసినట్లు అయ్యా పంచాయతీల్లో తెలుస్తోంది. ముఖ్యం గా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వైఎస్ ఆర్సిపి ప్రచార కార్యక్ర మాలలో పాల్గొన కూడదన్న నిబంధన ఉండడంతో తమ అధినాయకుడు ఇచ్చిన పదవులను త్యజించి రాజీనా మాలు చేస్తున్నట్లు తెలుస్తోంది రాజీనా మాలు చేస్తే వైకాపా ప్రచార కార్యక్రమాలలో ఇబ్బంది లేకుండా పాల్గొనడానికి అవకాశం ఉంటుందని రాబోయేది వైఎస్ ఆర్సిపి పార్టీయేనని అందుకు అనుగు ణంగానే రాజీనామాలు చేస్తున్నట్లు వాలంటీర్లు బహిరంగంగా పేర్కొం టున్నారు. ఇదిలా ఉండగా ఒక నాలుగు ఐదు రోజుల్లోపు ఉన్న వాలంటీర్లు సైతం రాజీనామా చేసే యువ తరంలో ఉన్నట్లు తెలుస్తోంది. పులగం పల్లి పంచాయతీలోని పదిమంది దోన్ని కోటలో మరికొంత మంది రాజీనామాలు చేసినట్టు తెలుస్తోంది. పులగంపల్లిలో పంచా యతీ కార్యదర్శి మస్తా న్ కు తమ రాజీనామా పత్రాలను అందజే యడం జరిగింది.



# సమిష్టి కృషితో మడకశిరలో టిడిపి జండా ఎగురవేద్దాం

## – ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్



మడకశిర మేజర్ న్యూస్ : త్రికరణ శుద్ధితో పార్టీ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా చేసు కొని ఐకమత్యంతో కలిసిక ట్టుగా పనిచేసి మడకశిరలో టిడిపి జండా ఎగరవేసి, వైసిపిని తరిమి కొట్టాలని ఉమ్మడి పార్టీల అభ్యర్థి సుని ల్, ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పెనుకొండ పార్టీ కార్యాలయం లో ఉమ్మడి పార్టీ శ్రేణులతో ఎన్నికల ప్రచారంకు సంబదించి ప్రణాళిక పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రస్తుతం జరు గబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్క రు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి శక్తివంచన లేకుం డా పనిచేయాలని కోరారు. అదే విధంగా అధిష్టానం ఆదే శంతో ప్రతిష్టాత్మకముగా చేప డుతున్న శంఖారావం కార్యక్ర మంను పనితనంలో మరింత వేగవంతం పెంచాలని తెలి యజేశారు. దీనికి తోడు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వెళ్ళి తెలియచేయా లని సూచించారు. మడకశిర నియోజకవర్గంలో, హిందూ పురం పార్లమెంట్ స్థానాల్లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరవేయడంలో కంకణ బదులు కావాలని తెలియజే శారు. రాష్ట్ర వ్యాప్తంగావైసిపి పాలనకు చరమగీతం పాడేం దుకు ప్రజలంతా ఆసక్తిగా ఉన్నారని, వైసీపీ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడు తున్నారని వచ్చేది టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వ మేననిజోష్యంచెప్పారు .రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించే పరిపాలన దక్షుడు చంద్రబా బే అంటునే కావున జరుగబో వు ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పనిచేసి మడకశిరలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరవేద్దామని పేర్కొన్నారు. ఐకమత్యమే మహాబలం అన్న సూక్తితో నియోజక వర్గంలోని నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీఎమ్మెల్యే ఈరన్న ఉమ్మడి పార్టీ శ్రేణుల కు సూచించారు.

# సత్యసాయి జిల్లా సాధకుడు శ్రీధర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

## – ప్రచారంలో దుద్దుకుంట కిషన్ రెడ్డి



**అమడగూరు, మేజర్ న్యూస్ :**

సత్య సాయి జిల్లా సాధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేదల పెన్నిధి పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. శని వారం మండల పరిధిలోని గుండువారిపల్లి పంచాయతీ పరిధిలోని సోలకుంట్ల, మామిడి మాకలపల్లి, గుండువారిపల్లి గ్రామాలలో దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలత కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి చేపట్టిన నవ రత్నాలు, సంక్షేమ పథ కాలపై ఆయా గ్రామా ల్లో ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దుద్దు కుంట కిషన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లో కుల మతాలకు, పార్టీ లకు అతీతంగా ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అందజేయడంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గట్టిగా కృషి చేశారన్నారు. రాబోయే రోజు ల్లో పుట్టపర్తి నియోజక వర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే మరోసారి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపిం చాలని ఆయన ఓటర్లను అభ్యర్థిం చారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇందుకు ఓటర్లు దుద్దుకుంట కిషన్ రెడ్డిని ఎంతో ఆప్యా యంగా అక్కను చేర్చుకుని కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలప్రసాద్ రెడ్డి జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, మండల రైతు సంఘం అధ్యక్షులు ధర్మారెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, సర్పంచులు మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆదినారాయణ, షబ్బీర్, ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, నాగరా జు, శ్రీరాములు, పెద్దపయ్య, కో ఆప్షన్ నెంబర్ కాజా పేరా, వైఎస్ ఆర్సిపి నాయ కులు గోపి, కొండారెడ్డి, ఫకీర్ రెడ్డి, సోము, ఈశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాబు, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాల పాటి దిన్నే శ్రీ ఆంజనేయస్వామి ఆల యంలో శనివారం సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం నుంచి ఆల య శుద్ధి, అర్చనలు, అభిషే కాలు, అర్చనలు, దూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వివిధ ప్రాం తాలు నుండి భక్తాదులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం శ్రీరామనామస్మరణతో మారుమోగింది.

# తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజీనామా



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. అలాగే వైసీపీ సభ్య త్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. నేడు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే పార్టీ కంది కుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుం టున్నట్లు సమాచారం.

## పింఛన్లు పంపిణీని

# పరిశీలించిన ఎంపిడిఓ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఉన్నతా ధికారులు అదేశాలు మేరకు ఎంపిడిఓ రాణమ్మ మండల పరిధిలోని పి.కొత్త పల్లి, నల్లచె రువు , తలమర్లవాండ్ల పల్లి, బాలేపల్లి తాండ గ్రామ పంచాయతీలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ విధానాన్ని ఎంపిడిఓ పరిశీలిం చారు. లబ్ధిదారులకు అందజేస్తున్న తీరును పర్యవేక్షించారు.ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదే శాలు , ఎన్నికల కమిషన్ నియమాలను పాటి స్తూ ఏప్రిల్, మే, జూన్, నెలల్లో సచివాలయ సిబ్బంది ద్వారా పింఛ న్లు పంపిణీ జరుగు తుందన్నారు. నియమ నిబంధనల మేరకు మినహాయించిన వారికి ఇంటివద్దకే పంపిణీ చేయాల న్నారు. ఎటువంటి అలసత్వం, లంచం తీసుకున్న తమ దృష్టికి తీసుకురావాలని లబ్ధి దారులతో మర్యధ పూర్వకంగా మెలగా లని సూచించారు.



# కర్నాటక నుండి జిల్లాలోకి ఏది అక్రమంగా ప్రవేశించకూడదు

## – నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టండి : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

## – జిల్లాలోని కంబదూరు , కర్నాటకకు చెందిన నాగలాపురం చెక్ పోస్టులను సందర్శించిన ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ జిల్లాలోని కంబదూరు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల వేళ కర్నాటక నుండి మద్యం, డబ్బు , ఎన్నికల తాయిలాలు అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాల న్నారు. కర్నాటక నుండి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి ఏది అక్రమ రవాణా జరుగకుండా అడ్డుకట్ట వేయాలి అని అన్నారు. అనంతరం... కర్నాటకకు చెందిన నాగలాపురం చెక్ పోస్టును సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న కోట ఎస్సైతో మాట్లాడారు. ఇప్పటి వరకు ఎలాంటి సీజర్స్ చేశారో అడిగి తెలుసుకున్నారు. కంబదూరు పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. పోలీసు స్టేషన్ రికార్డులను సమీక్షించారు. పెండింగు వారంట్లు, పెండింగు అరెస్టులు తొందరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జాప్యం లేకుండా కృషి జరగాలి. కిరాయి హంతకులు, రౌడీషీటర్లపై ఈ ఎన్నికలు ముగిసే వరకు ఎలాంటి హింసా ఘటన లకు, అల్లర్లకు తావు లేకుండా వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సమస్యాత్మక గ్రామాల లో ఫ్లాగ్ మార్చ్ లు, పల్లెనిద్రలు నిర్వహించాలి.



ప్రజలతో నేరుగా సమావేశమై సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పక్కాగా కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రూరల్ సి.ఐ నాగరాజు, కంబదూరు ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116




### జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో

# టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని అప్పేచెర్ల గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, పెద్దన్న, షెక్షావలి, మల్లేష్, రాజు మరి కొంతమంది వైసిపి పార్టీని వీడి శనివారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.టిడిపిలోచేరిన అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిజేసీ అస్మిత్ రెడ్డి గెలుపు కోసం తమ స్థాయశక్తుల మేరకు కృషి చేస్తామని తెలిపారు.



# మాజీ తెలంగాణ గవర్నర్‌ను కలిసిన కాపు దంపతులు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : మాజీ తెలంగాణ గవర్నర్ తమిళ సైను శనివారం రాయదుర్గం బిజెపి నాయకులు, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి కాపు భారతి మర్యాదపూర్వకంగా తెలంగాణ మాజీ గవర్నర్ ను చెన్నైలో ఆమె నివాసంలో కలిశారు. అనంతరం త్వరలో జరగబోయే ఎన్నికల గురించి ఆమె కాపు రామచంద్రారెడ్డి దంపతులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికు భారతీయ జనతా పార్టీలో కి కాపు రామచంద్రారెడ్డి చేరిన అనంతరం బిజెపి అగ్ర నాయకులతో పరిచయం ఉండడం విశేషం గా భావించవచ్చు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే పేదరిక నిర్మూలన సాధ్యం : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే పేదరిక నిర్మూలనం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో 29వ వార్డు 22వ వార్డుల నుండి 365 కుటుంబాలు, అదేవిధంగా టిడిపి నుండి 105 కుటుంబాలు వైఎస్ఆర్సిపి లో చేరిక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ కూడా పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి మళ్లీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, ప్రజలంతా రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకే పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. నవరత్నాల సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచిన సీఎం జగన్ తోనే పేదరిక నిర్మూలనం తప్పక సాధ్యమవుతుందని తెలిపారు. 29వ వార్డు ఇంచార్జ్ బాలిరెడ్డి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు, 22వ వార్డు ఇన్చార్జ్ కుమారస్వామి ఆధ్వర్యంలో అరవై కుటుంబాలు, అదేవిధంగా టిడిపి నుండి 105 కుటుంబాలు వైఎస్సార్సీపీలోకి చేరాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. కరోనా వంటి కష్టంలోనూ జగనన్న అండగా నిలబడి ప్రతి ఒక్కరికి సాయం అందించడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారందరూ కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ సైనికుల్ల పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలూరి ప్రకాష్, వార్డు ఇన్చార్జిలు కుమారస్వామి, బడన్నపల్లి కేశవరెడ్డి, పరంధామరెడ్డి, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## – ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : 20 ఏళ్లుగా అధికారం ఉన్నా లేకపోయినా ఈ సమస్యలపై నిరంతరం పోరాటం చేశానని.. మరో 40 రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓట ర్లను టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్య ర్థి కందికుంట వెంక టప్రసాద్ కోరారు. గత ఐదు రోజులుగా ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఇంటిం టా ప్రచార కార్యక్రమం లో దూసుకుపోతున్నారు. శనివారం పెన్నబడి వాండ్లపల్లి పంచాయతీ గుడాలగొంది, ఓబి ఆర్ తండా, ఓబిఆర్ కొత్తపల్లి, పులిగుండ్ల పల్లి, రాజ మోల్లపల్లిలలో ఇంటింటా ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్య ర్థి కందికుంట వెంకట ప్రసాద్ రాక సంద ర్భంగా మహిళలు హారతులు పట్టుతూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పార్టీ కందికుంట మాట్లా డుతూ నియోజ కవర్గంలో పరిస్థితులు, సమ స్యలు అన్నీ తనకు తెలుసు అని.. ఎమ్మెల్యేగా గెలుపొం దిన వెంటనే నియో జకవర్గం మారుస్తానని తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రతి కుటుంబానికి అందించే బాధ్యత చేపడతామని తెలిపారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో పయనింప చేస్తారని పేర్కొ న్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిపిఐ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సిపిఐ కాలనీలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పర్యటించారు. కాలనీలో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్దకు సంక్షేమం అభివృద్ధి యధావిధిగా జరగాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని అధిక మెజారిటీతో గెలిపించి మరోసారి మన జగనన్న ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి జరగాలంటే టిడిపికి ఓటు వేయండి



## గంగవరం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన పయ్యావుల విజయ్ సింహ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు విజయ్ సింహ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గంగవరం గ్రామంలో నాయకులు, కార్యకర్తలు విజయ సింహకు పూలమాలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులు మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, విరుపాపల్లి రాధాకృష్ణ, తగ్గుపర్తి రాధాకృష్ణ , మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, విజయ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ కంచరాముడు సర్పంచ్ రామ్మోహన్, మాజీ సర్పంచ్ వెంకటేష్ మరియు కార్యకర్తలతో కలిసి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 1,22,000 రూపాయలు అందిస్తామన్నారు. అందులో భాగంగా మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి 15000 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళకు ఉచిత బస్సు నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిక ధరలతో పేదల పడుతున్న కష్టాలను తెలుసుకొని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరలు తగ్గిస్తామని, ప్రజలు పడుతున్న కష్టాలను తీరుస్తామన్నారు కావున టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని కరపత్రం అందజేస్తూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్, వీరాంజి, బి. శ్రీనివాసులు, బాషా, సుబ్బయ్య, చిత్ర కీర్తి, బాల రంగయ్య, కోనాపురం జయరామ్ సిరపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నన్ను గెలిపిస్తే హిందూపురాన్ని ఐటి హబ్ గా మారుస్తా

### నేను పోటీ నుండి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు : పరిపూర్ణానంద స్వామి



**హిందూపురం మేజర్ న్యూస్:** విద్యాభివృద్ధి తోనే సమాజం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని విద్యారంగాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఎన్నికల్లో తనను గెలిపిస్తే హిందూపురం ఐటి అబ్ గా మారుస్తానని కాకినాడ శ్రీ పీఠం పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు, ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా హిందూపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీకంఠపురం లో ఉన్న ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను పరిశీలించిన పరిపూర్ణానంద స్వామి, పాఠశాల,కళాశాలలో నెలకొన్న పలు సమస్యలపై ఆయన ఆరా తీశారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ వారికి సరైనటువంటి భవన సదుపాయం లేకపోవడంతో మూతపడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు, ప్రభుత్వ అధికారులు,పాలకుల నిర్లక్ష్య కారణంగా విద్యారంగం వెనకబడుతూ,ప్రైవేట్ విద్యారంగం ముందుకెళుతుందని ఆయన అభిప్రాయపడ్డారు,ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం తాను రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగిందని అందులో భాగంగానే హిందూపురం నుండే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభిస్తున్నానని తెలిపారు, హిందూపురం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సంకల్పించానని తాను ఎంచుకున్న సప్తపది అంశాల్లో మూడో అంశం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో పార్లమెంట్ స్థానం నుండి తప్పనిసరిగా పార్టీ యొక్క సింబల్ పై పోటీ చేయబోతున్నట్లు తెలిపారు. జాతీయ పార్టీ ఏమైనా మొండి చేయి చూపితే పోటీ నుండి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇండిపెండెంట్గా అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తానని తెలిపారు. తనకు తన,మన అనే తారతమ్యం లేదని నిస్వార్థంగా రాజకీయ పరంగా సమాజానికి సేవ చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు, గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తరప్రదేశ్ అభివృద్ధిలో చాలా వెనుకబడిందని ఇదేవిధంగా ఆ రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు దౌర్జన్యాలు రౌడీయిజం ఉండేదన న్నారు అదే సన్యాసి ఆదిత్య యోగి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ రాష్ట్రం ఎంతో ప్రశాంతంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు, అలా తాను కూడా హిందూపురం ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు, ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజా ప్రతినిధి అయి హిందూపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.

# సేవ చేస్తున్నందుకే

## కాంగ్రెస్ పార్టీలో మూడవసారి అవకాశం

### గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి మూడవసారి అవకాశం కల్పించిందని కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ అన్నారు. గుంతకల్లు పట్టణంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో 9 మంది కాంపిటీషన్లో ఉంటే అధిష్టానం గుర్తించి టికెట్ ఇవ్వడంతోనే విజయం సాధించానని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నన్ను రఘువీరారెడ్డి గుర్తించి 2014-2019 ప్రస్తుతం ఎన్నికల్లో సీటు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ ద్వారా పోటీ చేయడం అనేది చాలా గొప్ప విషయంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గం ప్రజలు ఎంతగానో ఆదరించారని ప్రజల రుణాన్ని తీర్చుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే రైల్వేలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు అన్నీ స్థానికులకు కేటాయిస్తామని గుంతకల్లులో నిరుద్యోగ యువత యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో కమ్యూనిటీ హాల్ లో నిర్మిస్తామని ప్రతి గ్రామంలోనూ స్మశానవాటికలు ఏర్పాటు చేస్తామని గుంతకల్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్య తీర్చడానికి కృషి చేస్తామని వివరించారు. గుంటకల్ గుత్తి పామిడిలో పరిశ్రమలు తీసుకొని వచ్చి నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోనే చెరువులన్నిటికీ నీటిని అందించి రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండేలా చేస్తామని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నిటిలోనూ వ్యాధులకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు 24 గంటలు వైద్యం అం దే విధంగా కృషి చేస్తామని గుంతకల్లులోనే ఉర్దూ కళాశాల ప్రస్తుతం నిరుపయోగంగా ఉందని దాన్ని తెరిపించి అధ్యాపకులను నియమించి నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. కసాపురం రోడ్ అండర్ బ్రిడ్జి విస్తరించి ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాటు చేస్తామని గుంతకల్లు బళ్లారి గెట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పామిడిలో టెక్స్టైల్స్ ఏర్పాటు చేసి అర్హులై వారికి కుట్టుమిషన్లు అందించి పని కల్పిస్తామని పేర్కొన్నారు. గుత్తి మిలిటరీ కాలనీలో ప్రత్యేకంగా మురికి కాలువలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని గుత్తి కోటను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారంలో ఒకరోజు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# సీటు రాకపోయినా తెదేపా జెండా వదలం

### - డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డా పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు ఆధ్వర్యంలో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ నందు శనివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ టిడిపిలో అసెంబ్లీ అభ్యర్థి కంటెస్టుగా టికెట్ కోసం ప్రయత్నం చేసి నియోజకవర్గంలోని 108 గ్రామాలలో నిర్విరామంగా గడపగడపకు ప్రచారం చేశానని ఎక్కడికి వెళ్ళినా ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనాలు పలికారని అన్నారు. అయితే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం దృష్ట్యా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని మా సొంత అజెండా కంటే చంద్రబాబు నాయుడు అవసరం ఈ రాష్ట్రానికి ఉందని అన్నారు. ప్రజా ఆదరణను గుర్తుచేసుకొని ఈ సందర్భంగా కంటనీరు పెట్టారు. అసెంబ్లీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంను అభ్యర్థిస్తూ పార్టీ కోసం నా కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలవాలని గ్రామ అభివృద్ధి కోసం వ్యక్తిగత విషయాలలో నాకోసం కష్టపడ్డ ఏ కార్యకర్త మీ దగ్గరకు వచ్చిన మీరు వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. మీకున్న రాజకీయ అనుభవానికి గుంతకల్లు నియోజకవర్గం తప్పకుండా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నేను మీ కుటుంబంలో ఒకటిగా ఉంటానని నియోజ కవర్గ అభివృద్ధికి పాటుపడతానని మీలో ఎవరు వచ్చినా ఒక అన్నగా తమ్ముడిగా మీకు అండగా ఉంటానని అన్నారు. డాక్టర్ పత్తి హిమబిందు ఝాన్సీ లక్ష్మీబాయి లాంటిదని గుత్తి నుండి గుంతకల్లుకు ప్రచార రథంలో ఎర్రటి ఎండలో నాతో పాటు పాల్గొన్నారని ఆమె యొక్క డెడికేషన్ సమయస్ఫూర్తి ఎంతో నచ్చిందని అన్నారు. పత్తి హిమబిందుకు, ఆమె వెంట ఉన్న కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి, కెసి హరి, బండారు ఆనంద్, బిఎస్ కృష్ణారెడ్డి, ఇందిరా దేవి, జానకి, స్వామి దాసు మరియు గుంతకల్లు, గుత్తి, పామిడి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో

# మెట్టు గోవింద రెడ్డికి జననీరాజనం

### ప్రజాశ్రేయస్సే నా లక్ష్యం అంటున్న మెట్టు గోవిందరెడ్డి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండల కేంద్రంలో భూప సముద్రం గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసి ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మరియు మండల కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి, రోడ్ షో నిర్వహించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మెట్టు గోవింద్ రెడ్డికి నీరాజనం పట్టారు స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. మంచి చేసే నాయకుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలబడిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకునే ఆవశ్యకత ప్రజలందరి పైన ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు ప్రజా రంజిక పథకాలను ప్రవేశపెట్టి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అయితే నేమి జలయజ్ఞం అయితే నేమి ఫీజు రియంబన్ పథకాల ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డారు అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా జగన్మోహన్ రెడ్డి కూడా 3వేలు రూపాయలు పెన్షన్ అమ్మ ఒడి విద్యా దీవన వసతి దీవెన నాడు నేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అన్నారు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చెప్పుకోవడానికి ఒక ప్రచారంజిక పథకం కూడా లేదన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ బూటకమే తప్ప మరొకటి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చాడంటే కచ్చితంగా నూటికి నూరు శాతం హామీలు నెరవేరుస్తారు అన్నారు గ్రామం పురవీధుల గుండా రోడ్ షో వైసిపి ప్రభుత్వ పాలనలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికి అందుతున్నాయని తాము సంతోషంగా ఉన్నామని జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు ప్రజలు మెట్టుకు తెలిపారు.నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నేత్ర పల్లి కాంట్రాక్టర్ క్లాస్ వన్ కాంత రెడ్డి, గౌని ఉపేంద్ర రెడ్డి, ఎంపీపీ భవాని, బేలో సర్పంచ్ కోట్ల రమేష్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు, వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని భాష్యం పాఠశాలను సీజ్ చేయాలి..

## - ఎస్ఎఫ్ఐ ఆందోళన.. పాఠశాల కార్యాలయానికి తాళం వేసిన ఎంఈఓ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో అనుమతులు లేకుండా భాష్యం పాఠశాల మూడవ రోడ్డు లో ప్రారంభించి, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా 2024- 25 అడ్మిషన్ లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు భాష్యం పాఠశాల చేరుకొని అక్కడ అడ్మిషన్ నిర్వహిస్తున్న సందర్భంగా డిప్యూటీ డిఈఓ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలం భాష్యం పాఠశాల దగ్గరికి ఎంఈఓ సుబ్బయ్య చేరుకొని పాఠశాల అనుమతి లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకుంటామని చెప్పి ఫ్లెక్సీలు తొలగించి అడ్మిషన్ పత్రాలు తీసుకొని ఆఫీస్ కు తాళం వేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతుర్ పరమేష్ మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే భాష్యం పాఠశాల నూతనంగా నగరంలో రెండవ బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని పండిపడ్డారు. ఇప్పటికే దాదాపు 70 కి పైగా అడ్మిషన్స్ స్వీకరించడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థి నుంచి అడ్మిషన్ ఫీజు రూపంలో 5500 వసూలు చేయడం జరిగిందని, జిల్లా ఉన్నత అధికారులు డీఈఓ స్పందించి ముందస్తు అడ్మిషన్ చేసిన పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ యూనిఫాంలో అమ్ముతున్న భాష్యం పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి పట్టణ అధ్యక్షుడు భీమేష్ నాయకులు సోము,చంద్ర, వీరు తదితరులు పాల్గొన్నారు.

# కుట్ర రాజకీయాలకు విసిగి పార్టీకి రాజీనామా : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం, యువతకు మంచి భవిష్యత్ కల్పించడం, ప్రజలకు తన వంతు సేవలు అందించాలన్న ఆశ యంతో వైకాపాలో చేరి ప్రజల మద్దతుతో ఎంపీపీగా పదవీ బాధ్యతలు స్వీకరిం చానని, పార్టీలోని కొందరు స్వార్థ రాజకీయ నాయకుల చేపడుతున్న కుట్రలు, అభివృద్ధి నిరోధక చర్యలు రాజకీయాల కారణంగా తన ఆశయం సాధించలేని పరిస్థితిలో వైకాపాన్ని వీడాల్సి వచ్చిందని, గత్యంతరం లేని స్థితిలో పార్టీ సభ్య త్వానికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలి పారు. వైకాపా ఆవి ర్భావం నుండి పార్టీ అభివృద్ధికి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఎంతో కృషి చేశాన న్నారు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన తాను ఈ ప్రాంత అభి వృద్ధి సంక్షేమం స్థానిక యువతకు భవిష్యత్ భద్రతా కల్పించాలన్న ఆశయంతో రాజకీయా లలోకి వచ్చానని, మండల ప్రజల ఆధార అభిమానాలు, ఆశీస్సులతో ఎంపీపీగా గెలవడం జరిగింద న్నారు. తనపై నమ్మకం ఉంచి అండగా నిలిచిన మండల ప్రజల రుణం తీర్చుకొనడానికి వీలు లేకపోవడంతో గత్యం తరం లేని స్థితిలో తన ప్రాంతా ప్రజల సంక్షే మం కోసం భవిష్యత్ కార్యాచరణ కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని, తన అభిమానులు శ్రేయోభిలాషుల అదృష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళికలు ప్రకటిస్తానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి చేయూతనిచ్చే పార్టీలో చేరతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ మంజునాథ్ పలువురు ఆదినారా యణ యాదవ్ అభిమానులు కార్య కర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :పార్టీ విధి విధానాలు పాటించక, తనపై ఉంచిన బాధ్యతలను విస్మరించి అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పార్టీకి నష్టం కలిగించే చర్యలు చేపడుతున్న ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని, తన నిజాయితీ చాటుకో వాలన్నా పార్టీ సభ్య త్వంతో పాటు పదవికి రాజీనామా చేయాలని శనివారం స్థానిక వైకాపా కార్యాల యంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమా వేశంలో వైకాపా ప్రజా ప్రతినిధులు పేర్కొ న్నారు. ఇటువంటి రాజకీయ అనుభవం ప్రజలతో సంబంధాలు లేకుండా, దూర ప్రాం తాలలో సొంత వ్యాపా రాలు వ్యాపకాలతో ఉండే వ్యక్తి అయిన ఆదినారాయణ యాద వ్ ను బీసీ సామాజిక వర్గాన్ని చెందిన వ్యక్తి గా గుర్తించి పార్టీ తర ఫున ఎంపీపీ అభ్యర్థిగా నిలపి ఏకగ్రీవంగా ఎంపిక అయ్యేలా పార్టీ కృషి చేసిందన్నారు. సమాజంలో తనకు హోదా గుర్తింపు అందించిన వైకాపా పార్టీని విమర్శించడం తగదు అన్నారు. అధి కారం నిధులు ఉన్న మండలంలో ఎటు వంటి అభివృద్ధి పను లు చేపట్ట, అభివృద్ధి నిరోధక చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. పార్టీ అభి వృద్ధికి, ప్రజా సంక్షే మానికి ఎటువంటి కృషి చేయకపోగా ప్రభుత్వ, పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉంటూ అతిథిలాగా సమావేశాలకు మాత్ర మే హాజరవుతూ ప్రజా సమస్యలు పట్టించుకో క ప్రజలకు నష్టం తెస్తు న్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులపై పెత్తనం చెలాయించ డానికి ప్రయత్నించడం చేస్తున్నారన్నారు. గత కొద్ది కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరం గా ఉంటూ పదవిని మాత్రమే అనుభవిం చడం సిగ్గుచేటు అన్నారు. తన నిజాయతీని చాటు కొనడానికి పార్టీ సభ్యత్వంతో పాటు పార్టీ అందించిన పదవికి రాజీనామా చేసి ఎన్నికలలో నిజాయితీ చాటుకోవా లని వారు డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణ కోసమే కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సాధన కోసమే రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కూటామికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సంపూర్ణ మద్దతు ప్రకటించారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బీసీఆర్ దాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చదువుకోని, అవగాహన లేని కొందరు ఎమ్మార్పీఎస్ పేరుతో జాతీయ అంతర్జాతీయ నాయ కుల పేరుతో చలామణి అవుతూ పట్టుమని పదిమంది కూడా వెంట రానివారు కూడా వైసిపి నాయకులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయం చూసి కూడా ఆ ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను విమర్శించడం సరైంది కాదన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నా రని కొనియాడారు. గుంటూరులో వచ్చే నెల 8న జరిగే ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశం మందకృష్ణ మాదిగ నిర్వహిస్తారని, ఈ సమావేశాన్ని అడ్డుకుంటామని ప్రకటనలు ఇస్తున్నారు, మందకృష్ణ వరకు అవసరం లేదని, అనంతపురం జిల్లాకు చెందిన బీసీఆర్ దాస్ అనే నాతో మాట్లాడండి అని, ఏ అంశం పైన చర్చకు సిద్ధమని, నేను మీకంటే చదువుకున్నానని, నాలుగైదు భాషల్లో అనర్గళంగా మాట్లాడగలనని తెలిపారు. ఎమ్మార్పీఎస్ లో బ్రహ్మయ్య పని చేశారని, ఎమ్మార్పీఎస్ చేపట్టిన అనేక పోరాటాలలో ఆయన కంటే ఎక్కువ పని చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలపై దాడులు హత్యలు భూకబ్జాలు పెరిగిపోయాయని, దళితుల భూములను లాక్కున్నారన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ఈ వర్గాల ప్రజల అభివృద్ధికి అన్యాయం చేశారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పథకాన్ని పేరు మార్చి జగనన్న విదేశీ దీవెన పథకంగా మార్చి మహానీయుడిని అవమానించారని ధ్వజమె త్తారు. ఇంత అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని కూటమి గెలుపు కోసం ప్రచారం చేయాలని మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తారని బిసిఆర్ దాస్ తెలిపారు. బ్రహ్మయ్య మందకృష్ణ పై విమర్శలు మానుకొని మాదిగల జాతి కోసం కలిసి నడుద్దామని, ఎవరు మెప్పు కోసమో విమర్శలు మానుకోవాలని బీసీఆర్ దాస్ హితవు పలికారు.

# శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి చేయూత!



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్ర మానికి కదిరి పట్టణా నికి చెందిన బజాజ్ ఫైనాన్స్ ఉద్యో గి జగదీష్ వృద్ధుల సంక్షేమానికి చేయూత అందిం చారు. శని వారం శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలోని దాదా పు 20 మంది వృద్ధు లకు వస్త్ర దానంతో పాటు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా బజాజ్ ఫైనాన్స్ ఉద్యోగి జగదీష్ మాట్లాడుతూ శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి గత కొన్నేళ్లుగా వృద్ధుల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆమె చేస్తున్న మాన వతా సేవలు వెలకట్టలే నివన్నారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి వృద్ధుల సంక్షే మం కోసం నిత్యం పరితపిస్తున్నారని ఆమెకు చేదోడు వాదోడుగా ఉండేం దుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్ర మానికి తమ సహాయ సహకా రాలు ఉంటా యన్నారు. అనంతరం జగదీష్ ఆశ్రమ నిర్వాహ కురాలు అరుణ జ్యోతి చేతుల మీదుగా వృద్ధులకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి మాట్లా డుతూ కదిరి పట్టణా నికి చెందిన బజాజ్ ఫైనాన్స్ ఉద్యోగి జగదీష్ ఎంతో మాన వత్వంతో వృద్ధులకు చేయూత అందించా రని జగదీష్ కుటుంబ సభ్యులకు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ తరపున ఆమె ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలా జీ, జగదీష్ కుటుంభ సభ్యులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల కాలనీలో ఘర్షణ

## - దంపతులపై తీవ్ర దాడి - మరో వ్యక్తికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని జెఎన్టియు సమీపంలో ఉన్న కళాకారుల కాలనీలో ఘర్షణ చోటు చేసుకుంది. శనివారం ఉదయం దంపతులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. కళాకా రుల కాలనీకి చెందిన బాదుల్లా తులసి అనే ఇద్దరు దంపతులపై అదే కాలనీకి చెందిన ముని అనే వ్యక్తి మరణ యుధంతో దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. తన ఇంటి ముందు ఆటో శుభ్రం చేసుకుంటూ మురికి కాలువను తలపించేలా వ్యవహరిస్తున్నాడు అంటూ జరిగిన విషయానికి సంబంధించి ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘర్షణలో దంపతులు బాదుల్లా తులసీలతో పాటు ముని అనే వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# గీతా సారాంశాన్ని ప్రతి ఒక్కరూ మననం చేసు కోవాలి : సుధాశ్రీ



కదిరి, మేజర్ న్యూస్ : సమస్త మానవాళికి జీవన విధానం గురిం చి, ధర్మ పరివర్తన గురించి , సనాతన ధర్మం వైభవం గురించి తెలిపేదే గీతా సా రాంశమని, అటు వంటి భగవద్గీత గురించి నేటి తరం మానవాళికి గీతాసా రాంశం లోని పర మార్థం గురించి తెల పాలని గత సంవత్స రం అనగా మే నెల 23 వ తేదీ నుండి ఆన్లైన్ లో ప్రతి రోజూ రెండు గంటలు శ్లోకాలు తప్పులు లేకుండా ప్రతి ఒక్కరితో చదివించిదానికి భావం నేర్పించారని సుధా శ్రీ తెలిపారు. ఈ ఆన్లైన్‌లో హైదరాబాద్, విజయవాడ, బెంగళూర్ , తిరుపతి, ప్రొద్దుటూరు, కదిరి, మదనపల్లె, మడకశిర నుండి సభ్యులు మొత్తం భగవద్గీతను అనగా మొత్తం18 అధ్యా యాలు నేర్చుకొని మొదటగా కదిరి పట్టణంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ప్రహ్లాద సమేత శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో భగవద్గీత పారాయ ణం చేయడం జరిగిందని వారు శనివారం తెలిపారు. అందులో భాగంగానే గ్రూప్ లోని సభ్యులందరూ సుధా శ్రీ, ఆలయ ఈవో శ్రీనివాసులరెడ్డి, ఆలయ ఉప ప్రధానా ర్చకులు కుమార రాజా స్వామి, సమ క్షంలో గీతా పారాయణం చేశారు. సంకీర్త నలు ఆలాపన చేశారు. ఇంకా అందరూ భగవ ద్గీత యొక్క ప్రాము ఖ్యత గురించి మాట్లా డారు. ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డికి, ఆలయ ఉపప్రధాన అర్చకులు కుమార రాజా స్వామికి , ఆలయ సిబ్బం దికి ,సహాయ సహకారాలు అందించిన వారికి కార్యక్రమం నిర్వాహకులు శ్రీదేవి, మురళి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళపై విచక్షణారహితంగా దాడి

## - నగరంలోని హౌసింగ్ బోర్డు లో ఘటన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని హౌసింగ్ బోర్డులో లక్ష్మీ అనే మహిళపై దుర్గా భవాని అనే మహిళ విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి లక్ష్మీ అనే మహిళపై దుర్గాభవాని కక్ష పెట్టుకుని ఒక్కసారిగా ఆమె ఇంటి వద్దకు వచ్చి రాడ్డుతో దాడి చేసి గాయపరిచినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర రక్త గాయాలతో పడి ఉన్న ఆమెను గమనించిన స్థానికులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



